ప్రజాశక్తి

ఆదివారం 14 ఏప్రిల్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

పోటాపోటీ ప్రచారం

- ముమ్మర ప్రచారంలో వైసిపి, తెలుగుదేశం అభ్యర్థులు
- అభ్యర్థులు వెళ్లిన మండలాల్లో భారీగా విందు భోజనాలు
- నియోజకవర్గాల్లో పరిచయ కార్యక్రమాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నామినేషన్ల పర్వం సమీపిస్తోంది. నోటిఫికేషన్ విడుదలయ్యే నాటికి ప్రచారం ఒక దశ ముగించాలనే యోచనలో అభ్యర్థులున్నారు. ఇప్పటికే వైసిపి, తెలుగుదేశం అభ్యర్థులు ముమ్మర ప్రచారంలో ఉన్నారు. పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సీనియర్లు వ్యూహాత్మకంగా భేటీలు, సమ్మేళనాలు నిర్వహిస్తుంటే వారి కుటుంబీకులు ఇంటింటికీ తిరుగుతున్నారు. గ్రామాలు, వార్డులు అభ్యర్థుల రాకతో హోరెత్తుతున్నాయి. ఊళ్లలో రాజకీయ సందడి పెరిగింది. ప్రచారం ఊపందుకుంటోంది. వాడివేడిగా వ్యూహాలు నడుస్తున్నాయి. ఒక వైపు అధినేతల ప్రచారాలు అభ్యర్థులకు ఊరటను ఊపును తెస్తుండగా.. ఎంపీ అభ్యర్థుల వ్యూహాత్మక సమ్మేళనాలు సందడిని పెంచుతున్నాయి. నామినేషన్ల గడువు సమీపిస్తున్నందున సమీకరణల్లో మార్పులకు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవైపు గ్రామాల్లో ప్రచారం సాగిస్తూనే మరోవైపు తెరచాటున కీలకనేతలు మంతనాలు సాగిస్తున్నారు. బలమైన నేతలను రాబట్టుకునే పనుల్లో ఉన్నారు. చేరికలు కీలకంగా మారాయి. రెండు పార్టీల్లోనూ ఎత్తుకు పైఎత్తులుగా మాదిరిగా చేరికలు నడుస్తున్నాయి. వీటి వల్ల రాజకీయ వాతావరణం కూడా ఉత్కంఠగా మారుతోంది. పలు నియోజకవర్గాల్లో చేరికలపైనే ఎక్కువశాతం అభ్యర్థులు దృష్టి ▶ 2లో

చీరాలలో త్రిముఖ పోటీ..!

- అభ్యర్థులకు దూరమవుతున్న ద్వితీయశ్రేణి నేతలు
- పార్టీల మార్పుతో చెల్లాచెదురవుతున్న ప్రధాన పార్టీల క్యాడర్



కరణం వెంకటేష్ ఎంఎం.కొండయ్య ఆమంచి కృష్ణమోహన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, చీరాల

గుప్పెట్లో బిగించిన ఇసుక గుప్పిట్లోనే ఉందని అనుకుంటారు.. కానీ ఆ ఇసుక వేళ్ల సందుల్లోంచి జారిపోతూ ఉంటుంది. చివరికి గుప్పెట్లో కొంచెమే మిగిలి ఉంటుంది. చీరాలలో ప్రధాన పార్టీల్లో నేతల పరిస్థితి ఇలాగే ఉంది. ఇక్కడ ప్రధాన పార్టీల అభ్యర్థులు కింది నేతలందరూ తమ గుప్పెట్లోనే ఉన్నారని అనుకుంటున్నారు. కానీ సదరు నేతలు పార్టీ మారుతూ అభ్యర్థుల చేతుల్లోంచి జారిపోతున్న పరిస్థితి ఉంది.

చీరాలలో ఎన్నికలకు సంబంధించి ప్రధాన రాజకీయపార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులు ఖరారయ్యారు. వైసిపి నుంచి కరణం వెంకటేష్, టిడిపి నుంచి ఎంఎం కొండయ్య పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆమంచి కృష్ణమోహన్ పోటీచేయడం కూడా ఖరారైంది. 2009, 2014ల్లో చీరాల అసెంబ్లీకి త్రిముఖ పోటీ జరగ్గా 2024లో మరోసారి త్రిముఖ పోటీ జరుగనుంది. ఈ సారి పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థుల మధ్య రసవత్తర పోరు జరుగనున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని ద్వితీయశ్రేణి నేతలకు ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడింది. ఇప్పటికే వైసిపి, టిడిపి అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామాలు, వార్డుల్లో తిరుగుతూ ఓటర్లను కలుస్తున్నారు. చీరాలలో దశాబ్దకాలం పైగా స్థానికంగా నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిడిపి, వైసిపికి అండగా నిలిచేవారు కరణం, ఆమంచి వర్గీయులుగా చీలిపోయారు. 2014 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పోతుల సునీతను నవోదయం పార్టీ తరపున పోటీ చేసిన ఆమంచి ఓడించారు. అనంతరం టిడిపికి మద్దతు పలికారు. ఆ ఐదేళ్ల కాలంలో ఆమంచి వెంట ఉన్న వారే టిడిపి వర్గీయులుగా చలామణి అయ్యారు. నియోజకవర్గంలో మొదటి నుంచి టిడిపిని అంటిపెట్టుకొని ఉన్నవారు ఇబ్బందులు పడ్డారు. అ సమయంలోనే స్థానిక టిడిపి నేతలు తెలుగుదేశం అధినేత చంద్రబాబు వద్ద తాము పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. కానీ టిడిపి క్యాడర్‌కు మేలు జరిగింది లేదు. తరువాత 2019లో ఎన్నికల నాటికి ఆమంచి టిడిపిని వీడి వైసిపిలో చేరడంతో ఆయన వర్గీయులు కూడా వైసిపిలో చేరారు.

చీరాల నుంచి టిడిపి తరపున పోటీ చేసేందుకు బలమైన నేత కరువైన నేపథ్యంలో టిడిపి అధినేత విజ్ఞప్తి మేరకు కరణం బలరాం చీరాల నుంచి పోటీ చేశారు. టిడిపి వర్గీయులతో పాటు బలరాం అభిమానులు కూడా ఎన్నికల్లో పనిచేయడంతో 17 వేల ఓట్ల మెజారిటీతో బలరాం ▶ 2లో

మా ఊరికి ఓట్ల కోసం రావొద్దు..

- ఎన్నికలను బహిష్కరించిన దర్శిగుంట్ల, బొంతవారిపల్లి
- ఆయా గ్రామాల్లో బోర్డుల ఏర్పాటు



ఓట్ల కోసం రావొద్దంటూ..బోర్డు ఏర్పాటుచేసిన గ్రామస్తులు..

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

'మేము ఎన్నికలను బహిష్కరిస్తున్నాం.. ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు, ఓట్లు అడిగేందుకు మా ఊరికి ఎవ్వరూ రావొద్దు' అని మండలంలోని డీజీపేట పంచాయతీలోని దర్శిగుంట్ల, బొంతవారిపల్లి గ్రామాల ప్రజలు బోర్డుల ఏర్పాటుచేశారు.

ఎన్నికల సమయంలో నాయకులు వస్తారని, ఓట్లు వేయించుకొని గెలిచిన తరువాత తమ గ్రామాల వైపు కన్నెత్తి చూడరని, ఇక తామెందుకు ఓట్లు వేయాలంటూ ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తమ గ్రామాలకు రోడ్డు వేయించాలని దాదాపు 25 సంవత్సరాలుగా పాలకులకు విన్నవిస్తున్నామని, ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. తాము చందాలు వేసుకొని రోడ్డుకు మట్టి తోలించుకుంటే పంచాయతీ వారు తాము అభివృద్ధి చేసినట్లుగా చూపించి.. ప్రస్తుత పంచాయతీ పాలకులు బిల్లులు చేసుకున్నారని చెప్పారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని దర్శిగుంట్లకి చెందిన డీజీ పేట మాజీ వైస్ సర్పంచ్ వేముల నారాయణ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికలను బహిష్కరించాలని తమ రెండు గ్రామాల ప్రజలు నిర్ణయించుకొని గ్రామాలలో బోర్డులు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.

వైసిపిలో చేరిన బిజెపి నేత



బిజెపి జిల్లా మహిళా నేత జువ్విగుంట కోటేశ్వరి శనివారం ఒంగోలులో వైసిపిలో చేరారు. వైసిపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ధర్మయుద్ధానికి సిద్ధమవ్వాలి..

- కూటమి నాయకులకు గుణపాఠం చెప్పాలి
- చెవిరెడ్డి పరిచయ కార్యక్రమంలో మంత్రి సురేష్



మాట్లాడుతున్న చెవిరెడ్డి, మంత్రి సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

బిజెపి, టిడిపి, జనసేన కూటమి నాయకులకు తగిన గుణపాఠం చెప్పేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ఈ 30 రోజుల్లో ధర్మ యుద్ధానికి సిద్ధమవ్వాలని రాష్ట్ర మంత్రి, వైసిపి కొండపి అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. శనివారం నాడు కొండపి నియోజకవర్గంలోని పొన్నలూరు, జరుగుమల్లి, టంగుటూరు, శింగరాయకొండ, కొండపి, మర్రిపూడి మండలాల్లో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేశారు. కార్యకర్తల పరిచయ వేదిక ఏర్పాటుచేసి.. అనంతరం జరిగిన సభల్లో మంత్రి సురేష్ ప్రసంగించారు. గత పది సంవత్సరాలుగా కొండపిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవటం కార్యకర్తలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఈ పది సంవత్సరాల్లో ఇక్కడ శాసనసభ్యులు చేసిందేమీ లేదన్నారు. కొండపి నియోజకవర్గంలో తాను వచ్చిన దగ్గరనుంచి తనపై తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారని, భయమేంటో తెలుగుదేశం వాళ్లకి ఈ ఎన్నికల్లో చూపిస్తామని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పులివెందుల నియోజకవర్గం ఎలాగో కొండపి నియోజకవర్గంలోని ▶ 2లో

చీరాలలో త్రిముఖ పోటీ.!

(మొదటిపేజీ తరువాయి)

గెలిచారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బలరాం, ఆయన కుమారుడు వెంకటేష్ వైసిపికి మద్దతు తెలిపారు. చీరాల నుంచి రెండు పర్యాయాలు టిడిపి నుంచి గెలిచిన మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు కూడా టిడిపిని వీడి వైసిపికి మద్దతు పలికారు. టిడిపి తరఫున 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి, ఎమ్మెల్సీ అయిన పోతుల సునీత కూడా వైసిపికి మద్దతు పలికారు. ఈ సందర్భంలో టిడిపికి చెందిన వారిలో అత్యధికులు, పాలేటి వర్గీయులుగా ఉన్న వారు కరణం వెంట నిలిచారు. వైసిపిలోనే ఉన్న ఆమంచి కృష్ణమోహన్ పర్చూరు ఇన్‌ఛార్జిగా వెళ్ళడంతో ఆయన వర్గీయుల్లో కొందరు కరణం వైపు వెళ్లారు. కానీ మొదటి నుంచి చీరాల నుంచే పోటీ చెయ్యాలన్న ఆలోచనలో ఉన్న ఆమంచి.. ఎన్నికల నాటికి చీరాల వచ్చి కాంగ్రెస్ తరఫున పోటీకి సిద్ధపడ్డారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించి కొంత కసరత్తు జరిపిన పాలేటి వైసిపి నుంచి బయటకు వచ్చి చివరికి టిడిపిలో చేరారు. టిడిపి అభ్యర్థి కొండయ్య తరఫున పాలేటి ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసిపి నుంచి బిసి కోటాలో చీరాల టికెట్ ఆశించిన పోతుల సునీత అద్దంకి నుంచి పోటీకి అవకాశం లభిస్తుందేమో అన్న ఆశతో ప్రయత్నాలు చేశారు. టిడిపి నుంచి టిక్కెట్ ఆశించి భంగపడిన ఒకరిద్దరు నేతలు చీరాల నుంచి పోటీకి సన్నద్ధమవుతున్నారు. ఆమంచి కాంగ్రెస్ తరపున పోటీ చేయడం వలన తన వర్గీయులుగా ఉన్న వారి ద్వారా కాంగ్రెస్‌కు ఓటింగ్ పెంచుకునే వీలుంది. చీరాల నుంచి స్థానికంగా ఉన్న బిసిలకే అన్ని పార్టీల వారు టిక్కెట్ ఇవ్వాలన్న డిమాండ్‌ను కొద్ది రోజుల వరకు పెట్టారు. ఆమంచి కూడా మొన్నటి వరకు చీరాల వైసిపి టిక్కెట్‌ను బిసిలకే ఇవ్వాలన్నారు. కానీ చివరికి ఆయనే పోటీకి సిద్ధపడ్డారు.

టిడిపి 2009, 2014 ఎన్నికల్లో చీరాల టిక్కెట్‌ను చేనేతలకు ఇచ్చింది గానీ వారు విజయం సాధించలేదు. అయినా టిడిపి మరోసారి బీసీకే చీరాల టిక్కెట్ ఇచ్చింది. అయితే చీరాల ఓటర్లు రెండు దశాబ్దాలుగా సామాజికవర్గాలతో సంబంధం లేకుండా ఓట్లు వేస్తున్నారనే ప్రచారమూ ఉంది. చీరాలలో ఉన్న ముఖ్యమైన నేతల రాజకీయ అడుగుల కారణంగా ఇక్కడ పార్టీల ఓట్లు కూడా చీలిపోయాయి. తమకు అండగా ఎవరు ఉంటారు..? ఎవరి వల్ల హాని ఉండదు.? ఇలా పలు ఆలోచనలతో సదరు నేతల సమర్థతల ఆధారంగా ఓటర్లు ప్రభావితం అవుతున్నారు. చీరాల్లో త్రిముఖ పోటీ కారణంగా గ్రామాల్లో ఉన్న చిన్నచితకా నేతలు అభ్యర్థులను కలుస్తున్నారు. తమ ప్రాంత ఓట్లు మీకే అంటూ చెబుతున్నారు. మరుసటి రోజుకు వేరే పార్టీలోకి వెళ్లిపోతున్నారు.. వారిని సంతృప్తిపరచడం అభ్యర్థులకు తలకు మించిన భారమవుతోంది.

ధర్మయుద్ధానికి సిద్ధమవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

శింగరాయకొండ కూడా అలాగేననని, ఇక్కడ అత్యధిక మెజార్టీ తీసుకొచ్చి పార్టీని గెలిపించాలని సూచించారు. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తాను రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతో 36 సంవత్సరాలుగా ప్రయాణం చేస్తున్నానని, ఆ కుటుంబాన్ని నమ్ముకుంటే కార్యకర్తల కోసం ఎంత దూరమైనా వెళ్లటానికి సిద్ధంగా ఉంటారని చెప్పారు. ప్రతి కార్యకర్తకూ తాను అండగా ఉంటానన్నారు. తాను వ్యాపారాల కోసం పార్లమెంట్‌లోకి వెళ్లటం లేదని, కార్యకర్తలకు నాయకులకు గ్రామాలకు సేవ చేయడానికే పోతున్నానని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తనపై 88 కేసులు పెట్టారని, జైలుకు కూడా పంపారని చెప్పారు. తాను కార్యకర్తల కోసం జైలు జీవితాన్ని కూడా గడిపిన వ్యక్తినన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 972 కోట్ల రూపాయలతో అన్ని విధాలా అభివద్ధి చేసి తెలుగుదేశం నాయకులకు పుస్తకం రూపంలో పంచానన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా శింగరాయకొండలోనే నివాస ప్రాంతం శాశ్వతంగా ఏర్పాటు చేసుకుంటానని కార్యకర్తలకు వివరించారు. కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పరిచయ కార్యక్రమం నిర్వహించి.. అనంతరం కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. సభలకు సంతనూతలపాడు శాసనసభ్యులు డి జే సుధాకర్ బాబు అధ్యక్షత వహించారు.

పోటాపోటీ ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

సారించారు. ఇందుకోసం ప్రత్యేకంగా ప్యాకేజీలు నడుస్తున్నాయి. మండలాల్లో బలమైన నేతలకు బేరాలు పెడుతున్నారు. వస్తే ఎంతిచ్చయినా లాగేసుకుంటున్నారు. తెల్లారేసరికి పార్టీ జెండాలు మారిపోతున్నాయి. బలాబలాల్లో మార్పుల కోసం ఇదే పంథాను అనుసరిస్తున్నారు. బలహీనంగా ఉన్న చోట్లనే అభ్యర్థులు ఈ వ్యూహాల్లో ఉన్నారు. ఇక ఖర్చు విషయంలో కొందరు దూకుడుగా ఉన్నారు. హంగామాగా పోతున్నారు. వైసిపి పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి రోజుకో నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకొని మండల కేంద్రాల్లో ఆత్మీయ భేటీలు పెడుతున్నారు. అక్కడకు పార్టీ శ్రేణులను తరలించి విందులు ఇస్తున్నారు. నాలుగు రకాల నాన్ వెజిటేరియన్‌లతో వంటకాలు చేయించి పసందైన భోజనం పెడుతున్నారు. ఇవే ఇప్పుడు చెవిరెడ్డి ప్రచారం, పర్యటనల్లో హైలైట్‌గా చర్చ సాగుతోంది. మిగతా విషయాలు ఏమీ ప్రస్తావనకు రావడం లేదు. ఓట్లు పడటానికి ఏం చేయాలో అన్నీ చేయాలని మండలాల్లో నేతలకు చెబుతున్నారు. దేనికైనా వెనకాడొద్దని చెవిరెడ్డి స్పష్టంగా చెప్పేస్తున్నారు. మరో వైపు ఎంపీ మాగుంట కూడా నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఆయన వెళ్లిన చోట్లా అసెంబ్లీ అభ్యర్థులు అన్ని ఏర్పాట్లూ చూసుకుంటున్నారు. ప్రచారం క్యాంపులు నడుస్తున్నాయి. అసెంబ్లీ అభ్యర్థులు ఇప్పటికే కొందరు బయట ప్రాంతాలకు వెళ్లి అక్కడా సమావేశాలు పెట్టి వచ్చారు. వారందరికీ బస్సులు ఏర్పాటు చేసి ఓట్ల సమయానికి రావాలని చెప్పి వచ్చారు. అన్ని వైపులా గెలుపు కోసం అభ్యర్థులు దృష్టి సారించారు. ప్రచారంలోనే ఉత్కంఠ సంఘటనలూ జరుగుతున్నాయి. ఒంగోలులో ఇప్పుడు రెండు పార్టీల ప్రచారం సమయంలో నిఘా పెంచాల్సిన అవసరం ఉంది. సమతానగర్ గొడవలతో రెండు పార్టీల నడుమ ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. రెచ్చగొట్టే ధోరణులు పెరిగాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న చర్చ సాగుతోంది. బాలినేని కోడలిని అడ్డుకున్నట్లే మనం కూడా తెలుగుదేశం ప్రచారాన్ని అడ్డుకోవాలనే ఆలోచనలో వైసిపి నేతలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే వార్డుల్లో గొడవలు ఖాయమనిపిస్తోంది. ఏదేమైనా ప్రచారం ప్రశాంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత పోలీసులపైనా ఉంది.

మాగుంట, కందుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని అంబాపురం, వాగుమడుగు గ్రామాలలో శనివారం ఒంగోలు టిడిపి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు రాఘవరెడ్డి, మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. తొలుత ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఎదురేగి స్వాగతం పలికారు. శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి గెలిస్తే మార్కాపురం జిల్లా సాధన, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కందుల విఘ్నేష్‌రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ మోబోయిన బాబురావు, మాజీ మండల కన్వీనర్లు చప్పిడి రామలింగయ్య, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కె నరసింహారావు, నాయకులు కుందురు కాశిరెడ్డి, పెరికి సుఖదేవ్, కాటమరాజు, ఏ రోశయ్య, భయ్యా నాగేశ్వరావు, కదం ప్రసాద్, మేడికొండ బాలకోటయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలి ఇప్పించాలని వినతి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్: ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి కూలి నగదు ఇప్పించాలని గుంతచెన్నంపల్లి గ్రామానికి చెందిన పలువురు కూలీలు వేడుకుంటున్నారు. ఆకుల మౌలయ్య, రవణమ్మ, వెంకటేశ్వర్లు, గుణవతి, కొత్త వెంకటేష్, విజయమ్మ, నడిపయ్య, వెంకటలక్ష్మిమ్మ, ప్రభాకర్ తదితర ఉపాధి కూలీలు 2021-22లో ఉపాధి పనులకు వెళ్లినట్లు చెప్పారు. అప్పటి నుంచి తమకు కూలీ నగదు ఇవ్వలేదని తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల మండలం గోకులం పంచాయతీలోని వైసీపీ వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వరరెడ్డి, సండడి మస్తాన్‌రెడ్డి కనిగిరి అమరావతి క్యాంపు కార్యాలయంలో శనివారం టిడిపిలోకి చేరారు. వీరిని కనిగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ సంఖ్యలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరుతున్నారని, వైసిపి అరాచక పాలనను తట్టుకోలేక టిడిపిలోకి వస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఇస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు తాతపూడి జాన్సన్, వెలిగండ్ల టీడీపీ మండల మహిళా నాయకురాలు కొండా మంగమ్మ, కొండు విజయభాస్కర్ రెడ్డి, అక్కి శ్రీనివాసరెడ్డి, బండి శ్రీనివాసులు, నన్ను బాలకేశవులు,

సిఎస్ పురం: సిఎస్ పురం మండలంలోని కె అగ్రహారం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరాయి. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు ఎస్ రమణయ్య, చిన్నశివరామయ్య, వెంకటనారాయణ, కాటంరాజు యాదవ్, నడిపి కొండయ్య, గోశయ్యయాదవ్, బోడయ్య, రామయ్య తదితరులు 15 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. వీరందరినీ కనిగిరి పార్టీ కార్యాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని అన్నారు. నియోజకవర్గంలో రోజురోజుకూ టిడిపిలోకి వలసలు పెరిగిపోతున్నాయని, ప్రజల్లో మార్పు వచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోడేటి పెద్దఅల్లూరయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, గుంటిమడుగు వెంకటరామరాజు, ముప్పాళ్ల నరసింహారాజు, చావా సుబ్బయ్య తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుంచి వైసీపీలోకి చేరుతున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి సోదరుడు కుందురు కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో కంభం మండలం లింగాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఆ పార్టీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కుందురు కృష్ణ మోహన్‌రెడ్డి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మే 13న జరగనున్న ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డిని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు. టీడీపీ నుంచి వైసీపీలో చేరిన వారిలో రామిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, బి బాల గంగాధర్, ఎన్ శ్రీనివాసులు, పి నరసింహులు, డి ఖాసీంవలి తదితరులు ఉన్నారు.

16న విద్యార్థులకు సర్వే పరీక్ష


ప్రజాశక్తి-చీరాల

ఈనెల 16న 4వ తరగతి విద్యార్థులకు నిర్వహించబోయే రాష్ట్రస్థాయి అభ్యసన సాధన సర్వే పరీక్ష విద్యార్థుల స్థాయి నైపుణ్యాన్ని అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని మండల విద్యాశాఖ అధికారి పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. శనివారం ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్‌లో చీరాల డివిజనల్ స్థాయి పదమూడు మండలాల సీఆర్పీలు, ఫీల్డ్ ఇన్విజిలేటర్‌లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇంగ్లీషు, లెక్కలు, తెలుగు సబ్జెక్టులలో ఈ పరీక్ష ఉంటుందని అన్నారు. పరీక్ష రెండుసార్లు ఏదైనా రెండు సబ్జెక్టుల కాంబినేషన్‌తో ఉంటుందని అన్నారు. ఈ రెండు పరీక్షలు 15 నిమిషాల విరామంతో ఉదయం తొమ్మిది గంటల నుంచి 12:15 గంటల వరకు ఉంటాయన్నారు. ఫీల్డ్ ఇన్విజిలేటర్లు పరీక్ష జరిగే పాఠశాలకు 8 గంటలకల్లా చేరుకొని విద్యార్థులకు తగు శిక్షణ అందించి ఆ తర్వాత పరీక్షను నిర్వహించాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్‌గా పవని భానుచంద్రమూర్తి వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సల్మాన్‌రాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలుపునకు బాటలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఐదేళ్ల పాటు వైసీపీ ప్రభుత్వ హయాంలో అందించిన సంక్షేమ పథకాలే తమ గెలుపునకు బాటలు వేస్తాయని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శనివారం యర్రగొండపాలెం మండలంలోని నరసాయిపాలెం, బోయలపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో శాశ్వత సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, రాములు నాయక్, హరిబాబు నాయక్, బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

యాదవ కుటుంబాలు వైసీపీలో చేరిక

పుల్లలచెరువు: మండలంలోని తెల్లగట్ల గ్రామం నుంచి 12 టిడిపి యాదవ కుటుంబాలు శనివారం వైసీపీలో చేరారు. వీరికి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో తగిన గుర్తింపునిస్తానని చెప్పారు. జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు లింగంగుట్ల రాములు, కోటిరెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంజీవనిగా 'ఆరోగ్యశ్రీ'

ప్రజాశక్తి-గిద్దలూరు

2007లో మహానేత వైఎస్సార్ ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ సేవలను క్రమంగా విస్తరించి నేడు 3255 జబ్బులకు ఉచితంగా చికిత్స చేసేలా చేయడం కేవలం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమయ్యిందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి అన్నారు. శనివారం ఆమె పట్టణంలోని 1 మరియు 4వ వార్డులలో ఆమె ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించే సంచలనాత్మక నిర్ణయం తీసుకున్న వ్యక్తి సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కరోనా క్లిష్ట సమయంలో కూడా కరోనా జబ్బును ఆరోగ్యశ్రీలో చేర్చి కరోనా బారిన పడిన ప్రతి పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత చికిత్స చేయించడం ఒక్క సీఎం జగన్ మోహన్ రెడ్డికే సాధ్యం అయిందని అన్నారు. కాబట్టి జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ సంక్షేమ ప్రభుత్వం కోసం జగనన్నను మరోసారి గెలిపించాలని, అంతేకాకుండా జగనన్న బలపరిచిన గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఓటు వేసి ఆశీస్సులు తెలియజేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల కోటయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఆర్డీ రామకృష్ణ, కాతా దీపిక, బాదం గోపాల్, కాతా నరసింహారెడ్డి, కోట సత్యనారాయణ, అంగం వాసు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కల్పనారెడ్డి

ఎరిక్షన్‌బాబు కుటుంబసభ్యుల ప్రచారం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు గెలుపు కోసం ఆయన కుటుంబ సభ్యులు త్రిపురాంతకం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల పట్ల అవగాహన కల్పించారు. జగనన్నను ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గూడూరి ఎరిక్షన్‌బాబు, ఎంపిగా మాగుంట శ్రీనివాసులురెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరి ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, కుమారుడు గూడూరి అజిత్, ఎరిక్షన్ బాబు చెల్లెలు కోల కేథరిన్, వారి కుమార్తె భావన, కుమారుడు శశి ప్రీతం, ఎనుబరి ఎస్తేర్ రాణి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎరిక్షన్‌బాబు కుటుంబసభ్యులు

ఇంటర్‌లో వాగ్దేవి విద్యార్థినుల ప్రభంజనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఇంటర్ ఫలితాలలో యర్రగొండపాలెం పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రభంజనం సృష్టించారు. టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపిసిలో షేక్ తెహసిన్ 423/440 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్, ఎం హారిక బాయి 422/440 టౌన్ సెకెండ్, బి కల్పనాదేవి 405/440 టౌన్ థర్డ్ ర్యాంకు కైవసం చేసుకున్నారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో షేక్ పర్వీన్ 452/470 మార్కులు, సీఈసీలో బి కావేరి 453/500 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారు. వి దీపిల్ 426/500 మార్కులు సాధించి టౌన్ సెకెండ్, టి మౌనిక 413/500 మార్కులు సాధించి టౌన్ థర్డ్ ర్యాంకు సాధించారు. సీనియర్ ఇంటర్ సీఈసీలో టివి రామాంజలి 916/1000 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్, ఎంపిసిలో వై భార్గవి 980/1000 మార్కులతో టౌన్ సెకెండ్ స్థానం సాధించారు.

గ్యాస్ లీక్ అయ్యి

రెండు పూరిళ్లు దగ్ధం

సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి-పీసీపల్లి

గ్యాస్ లీక్ అయ్యి రెండు పూరిళ్లు పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.3 లక్షల మేరకు ఆస్తినష్టం జరిగింది. మండలంలోని నేరేడుపల్లి దళిత కాలనీలో ఓ పేద దళిత కుటుంబం, వృద్ధుల ఇల్లు కాలిపోయాయి. గుండాబత్తిన చైతన్య ఓ పేద రైతు. కొన్నేళ్లుగా వ్యవసాయం చేస్తున్నా ఇల్లు కట్టుకొనే స్థోమత లేక పూరింటిలోనే ఉంటున్నారు. చైతన్య తండ్రి మాలకొండయ్య కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం చైతన్య ఇంట్లో గ్యాస్ లీక్ అవడంతో వీటితోపాటు చెట్లు కూడా కాలిపోయాయి.

గుండెపోటుతో యువకుడు మృతి

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బూచేపల్లి

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడు గ్రామానికి చెందిన బుల్లం నారాయణ(38) అనే యువకుడు గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. మృతుడు వైసిపికి చెందిన యువ కార్యకర్త. అలాగే కురిచేడు ఎంపిటిసి బుల్లం వెంకట నరసయ్య తమ్ముడి కుమారుడు. కార్యకర్త మృతి వార్త తెలుసుకున్న దర్శి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి శనివారం ఉదయం వారి నివాసానికి చేరుకొని నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

39 మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-కురిచేడు

అక్రమంగా నిల్వ ఉంచి అమ్ముతున్న 39 మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం మద్యం అమ్ముతున్న షాపు మీద కురిచేడు ఎస్ఐ శ్రీకాంత్ తన బృందంతో దాడి చేసి బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వినుకొండ రోడ్‌లోని ప్రభుత్వం మద్యం దుకాణం పక్కనే ఉన్న కూల్‌డ్రింక్ షాపులో అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎస్ఐ తన సిబ్బందితో ఆ షాపును తనిఖీ చేసి మద్యం స్వాధీనం చేసుకొని షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు.

పొగాకు కిలో అత్యధిక ధర రూ.237

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి శనివారం టంగుటూరు మండలం కొణిజేడు గ్రామ రైతులు వేలం కేంద్రానికి 978 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 869 బేళ్లు కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 108 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.237 పలుకగా అత్యల్ప ధర రూ.220 పలికింది. సరాసరి కిలో ధర రూ.228.20 పలికింది. వేలంలో 20 కంపెనీలు పాల్గొన్నాయి. వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ వేలాన్ని నిర్వహించారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

సిఐ సోమశేఖర్

ప్రజాశక్తి-చీరాల

ఓటు హక్కును ప్రజలు అందరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని వన్ టౌన్ సిఐ సోమశేఖర్ అన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఐపిఎస్ ఆదేశాలు మేరకు చీరాల సబ్ డివిజన్ పోలీస్ అధికారి బేతపూడి ప్రసాద్ ఉత్తర్వుల ప్రకారం.. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా టూ టౌన్ సిఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐ మురళి, సిబ్బంది, బిఎస్ఎఫ్ బాలగాలతో కవాతు నిర్వహించారు. టూ టౌన్ పరిధిలోని హరీస్‌పేట, ఎల్‌బిఎస్ నగర్, ఆనందపేట, గాంధీ నగర్, పరిధిలోని పలు ప్రాంతాలలో రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా చీరాల ప్రాంతంలో పలు వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో నిబంధనలు పాటించ కుండా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ప్రజలు అలాంటి వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందిం చాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు.



నరేంద్ర వర్మ సమక్షంలో టిడిపిలో చేరిన జికె నాయుడు

టిడిపిలో చేరిన జికె నాయుడు

ప్రజాశక్తి - బాపట్ల

వైసిపి నాయకులు గాళ్ళ కోటేశ్వరరావు నాయుడు (జికె నాయుడు) వైసీపీని వీడి టిడిపిలో చేరారు. మండలంలోని కొండుబోట్లవారిపాలెంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో టిడిపిలో చేరారు. వేగేశన నరేంద్రవర్మ ఎంఎల్ఎగా గెలవాలని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో తాను టిడిపిలో చేరినట్లు జికె వెల్లడించారు. జికె నాయుడు సతీమణి కెబి పాలెం పంచాయతీ మాజీ సర్పంచ్ జి విజయనిర్మల టిడిపిలో చేరుతున్నట్లు ఆమె ప్రకటించారు. నరేంద్ర వర్మ గెలుపు కోసం స్వయంగా ప్రచారంలో పాల్గొంటామని జికె నాయుడు దంపతులు తెలిపారు.

సిపిఎం సానుభూతిపరుడు మృతి

ప్రజాశక్తి - పంగులూరు



తల్లపనేని శ్రీనివాసరావు

సిపిఎం సానుభూతి పరులు తలపనేని శ్రీనివాస రావు (56) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ పంగులూరు లోని ఆయన స్వగృహంలో శుక్రవారం రాత్రి మరణించారు. మధుమేహ వ్యాధితో బాధపడుతున్న ఆయన కిడ్నీలు ఫెయిల్ అవ్వటంతో గత మూడేళ్ల నుండి డయాలసిస్ చేయించుకుంటున్నారు. శుక్రవారం రాత్రి ఒకసారిగా అనారోగ్యం పాలై మరణించారు. శ్రీనివాసరావు కుటుంబం మొదటి నుండి సిపిఎం సానుభూతి కుటుంబంగా ఉంటుంది. గ్రామంలో సిపిఎంకు ఎంతో అండగా ఉండేవారు. ఆయన అన్నయ్య సుబ్బారావు గత 40ఏళ్ల నుండి సిపిఎం సభ్యుడుగా కొనసాగుతున్నారు. శ్రీనివాసరావు మృతదేహాన్ని సిపిఎం జిల్లా నాయకుడు రాయిని వినోద్ బాబు, వైసీపీ మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు సందర్శించి నివాళి అర్పించారు. మరణించిన శ్రీనివాసరావుకు భార్య జానకమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శనివారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అంజిబాబు

బిజెపి కూటమిని ఓడించండి

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్నికల బరిలో నిలిచిన మతతత్వ పార్టీలను ప్రజలు తరిమికొట్టాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజి బాబు అన్నారు. ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడారు. బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేనను ఎన్నికల్లో ఓడించాలని కోరారు. కాంగ్రెస్ బాపట్ల పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన జెడి శీలంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బాపట్ల పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీల్లో పూర్తి స్థాయి అవగాహన కలిగిన జెడి శీలం ప్రజల సాధక బాధలు గుర్తెరిగిన నాయకులని అన్నారు. గతంలో రాజ్యసభ సభ్యునిగా శీలం అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశారని అన్నారు. పార్లమెంటులో బాపట్ల గళం వినిపించేలా శీలంకు అవకాశం కల్పించాలని కోరారు. ఓటుకు నోటు ఇచ్చే వారి కన్నా ప్రజాసేవ చేసే శీలంకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రాంతీయల ఎంపీ అభ్యర్థులకు బాపట్ల ప్రాంతం పట్ల కనీస అవగాహన లేదన్నారు. స్థానికులు కాకపోగా వారు ఎక్కడ ఉంటారో ఎవరికి తెలియదని అన్నారు. మోడీకి టిడిపి, వైసిపిలు తొత్తులుగా మారాయని అన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దేవరాజు, పఠాన్ రాజేష్, చింతా బాబురావు, దండు రేణుక పాల్గొన్నారు.

సిద్ధార్థ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - మార్కాపురం



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదురుగా బోడపాడు రోడ్డులో నిర్మించిన సిద్ధార్థ జూనియర్ కళాశాల స్థాపించిన రెండో ఏడాదిలోనే మార్కాపురం డివిజన్లోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఏకైక విద్యాసంస్థని చెప్పడానికి సంతోషిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్, చైర్మన్ గోలమారి వెంకట నారాయణరెడ్డి తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో తమ కాలేజీ విద్యార్థులు డివిజన్ స్థాయిలో మొదటి స్థానం పొందారని తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో భారతి, ఎస్కె తస్లీమ్ 464మార్కులతో జిల్లా, డివిజన్ స్థాయిలో సత్తాచాటారని తెలిపారు. హిమబిందు 463మార్కులతో పట్టణ ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. బైపీసీలో ఎం గాయత్రి 430, సీఈసీలో మోజేష్ 444మార్కులతో రాణించారని తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో వై శివారెడ్డి 980 మార్కులతో సత్తాచాటారని తెలిపారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 20మంది విద్యార్థులు 400లకుపైగా మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థులు, తల్లి, దండ్రులకు కళాశాల సెక్రటరీ గోలమారి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ ఎన్ పెద్ద కాశయ్య అభినందనలు తెలిపారు.

డాక్టర్ వంశీకష్ణ సేవలు ప్రశంసనీయం

ఉగాది పురస్కారం అందజేత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



డాక్టర్ చాపల వంశీకృష్ణను సత్కరిస్తున్న దృశ్యం

వైద్య రంగంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చాపల వంశీకష్ణ సేవలు ప్రశంసనీయమని ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బా రావు తెలిపారు. లిటిల్ చాంప్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ నిరుపేదలు, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా ఉన్నారని అన్నారు. డాక్టర్ వంశీకష్ణ ఉగాది పురస్కారం అందుకోవడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి సేవా భావం కలిగిన వైద్యులు చాలా అరుదుగా ఉంటారన్నారు. లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరరావు మాట్లాడుతూ వైద్య వత్తికి హుందాతనాన్ని డాక్టర్ చాపల వంశీకష్ణ తెచ్చారని అన్నారు. దోస్తీ ఫౌండేషన్ చైర్మెన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సేవ చేయాలనే తపన ఉంటుందని అన్నారు. డాక్టర్ చాపల వంశీకష్ణ వైద్యునిగా కాకుండా సామాజిక విలువలు కలిగిన వ్యక్తిగా అందరి కీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. డాక్టర్ చాపల వంశీకష్ణకు జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. డాక్టర్ చాపల వంశీకష్ణ మాట్లాడుతూ ఉగాది పురస్కారం తన బాధ్యతను మరింతగా గుర్తు చేసిందన్నారు. లిటిల్ చాన్స్ అకాడమీ ద్వారా హాస్పిటల్ ఉచిత హెల్త్ కార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్డులు తీసుకువచ్చిన ప్రతి ఒక్కరికి ఉచిత ఓపితో పాటు రాయితీపై వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రక్త పరీక్షలు ఉంటాయన్నారు. తనకు పురస్కారం అందజేసిన నిర్వాహకులకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవారెడ్డి, శరత్ బాబు, నక్కల శ్రీనివాసరావు, హాస్పిటల్ మేనేజర్ సుధాకర్ పాల్గొన్నారు.

గెలిచిన తరువాత ఇళ్లు కట్టించి ఇస్తా..

21వ డివిజన్ ప్రచారంలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్



ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ బాలినేని శ్రీనివాసరెడ్డి

ఎన్ని అవంతరాలు వచ్చిన నగరంలో పేదలకు ఇటీవల 25వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని, 2024 ఎన్నికల్లో గెలిచిన తరువాత వారందరికీ ఇళ్లు కట్టించి ఇస్తానని మాజీ మంత్రి, ఒంగోలు ఎంఎల్ఎ బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక 21వ డివిజన్‌లో శనివారం ఆయన 'మన ఒంగోలు, మన వాసన్న' ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆ ప్రాంత ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఐదేళ్ల కాలంలో నగరంలో తానుచేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం చేసిన సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. డివిజన్‌లో సమస్యలు పరిష్కరించడానికి తనకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. వైసిపి నగర అధ్యక్షులు కటారి శంకర్, 21వ డివిజన్ కార్పొరేటర్ యనమల నాగరాజు పాల్గొన్నారు.

37వ డివిజన్ గాంధీనగర్‌లో

గాంధీనగర్ ఐదో లైన్‌లో 'మహిళలతో మమేకం. స్త్రీ శక్తితో శచిదేవి' కార్యక్రమం బాలినేని సతీమణి శచిదేవి శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బాలినేని శ్రీనివాసరెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఆమెతోపాటు వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధవి పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ స్వామి

ఎంఎల్ఎ స్వామి సమక్షంలో చేరిక

ప్రజాశక్తి - పొదిలి

మర్రిపూడి మండలం కూచిపూడి గ్రామాకి చెందిన గూడల గౌరిశంకర శర్మ, పాతకోట సుధాకరరెడ్డి కొండేపి ఎంఎల్ఎ డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో చేరారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం ఐక్యంగా పనిచేయాలని కోరారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండారెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో హరికుమారి, శిరీష

వర్మ సతీమణి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ సతీమణి వేగేశన హరికుమారి, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీష శనివారం పట్టణంలోని 24వ వార్డులో ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



చంద్రబాబుకు ఎన్టీఆర్ విజ్ఞాన సర్వస్వం తొలి గ్రంథం

చంద్రన్నకు 'ఎన్టీఆర్ గ్రంథం' అందజేత

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్టీఆర్ విజ్ఞాన సర్వస్వం యేడు సంపుటాల తొలి గ్రంథాన్ని గ్రంథకర్త రేపల్లె పట్టణానికి చెందిన సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు, సాహితీ వేత్త మన్నే శ్రీనివాసరావు ప్రజాగళంకు విచ్చేసిన చంద్రబాబుకు అందజేశారు. వెండితెర వేలుపు నందమూరి తారక రామారావు అనే అంశంతో ఎన్టీఆర్ సినీ, రాజకీయ చరిత్ర నేపథ్య ప్రస్థానానికి అక్షర రూపమిచ్చిన గ్రంథాన్ని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు రేపల్లె ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ తోకలిసి చంద్రబాబుకు అందజేశారు. ఎన్టీఆర్ విజ్ఞాన సర్వస్వంలో మిగిలిన ఆరు గ్రంథాలను త్వరలో సంపూర్తి చేసి తెలుగుజాతికి కానుకలుగా అందించాలని చంద్రబాబు కోరారు.



సభా ఏర్పాట్లు పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

బహిరంగ సభకు ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - కొండపి

సార్వత్రిక ఎన్నికల్లో కొండపి టిడిపి అభ్యర్థిగా ఉమ్మడి కూటమి బలపరిచి ఎంఎల్ఎ డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ఈనెల 19న నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా కొండపిలోని టంగుటూరు రోడ్డులో హెచ్‌పి పెట్రోల్ బంకు పక్కన పొలంలో బారి బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా కొబ్బరి కాయ కొట్టి పొలం రూటావెటర్‌తో శుభ్రం చేశారు. ఈ నామినేషన్ పక్రియకు సుమారు 30వేల మంది వస్తున్నట్లుగా నాయకులు తెలిపారు. నామినేషన్‌కు వచ్చే నాయకులు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జెడి శీలం

బిజెపిని ఓడించండి

ప్రజాశక్తి పర్చూరు

బిజెపి పదేళ్ల పాలనలో ఏపీకి రావలసిన హక్కులు నిరాకరించబడిందని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జెడి శీలం అన్నారు. పోలవరం, రాజధాని ఊసే లేదని అన్నారు. స్థానిక రోటరీ భవన్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం గంటా అంజిబాబు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. దేశంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకువెళ్లాలని సూచించారు. మణిపూర్‌లో జరిగిన సంఘటనపై మోడీ వైఖరి దురదృష్టకరమని అన్నారు. పర్చూరు కాంగ్రెస్ అభ్యర్థి నల్లగొర్ల లక్ష్మీజ్యోతిని, తనను గెలిపంచాలని కోరారు. సమావేశంలో భవనం పేరురెడ్డి, కె లింగేష్, కాంగ్రెస్ సెక్రెటరీ ఎస్కె రహీం, ఎన్ రామరాజు, పోతిన సంపత్, పులిపాటి రవి పాల్గొన్నారు.

ప్రభుత కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అసాధారణ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ పి సుధాకరరావు తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 32మంది పరీక్షలకు హాజరు కాగా 26మంది 81శాతం, జూనియర్ ఇంటర్ పరీక్షలకు 30 మందికి 14మంది 46 శాతం ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఒకేషనల్‌లో 63 శాతం, జూనియర్ ఇంటర్ 61 శాతం

టిడిపితోనే సమన్యాయం: గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

టిడిపితోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శనివారం దర్శి పట్టణంలోని పదో వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే బడుగు బలహీన వర్గాలకు బీసీలకు ముస్లింలకు అన్ని విధాల మేలు జరుగుతుందని ఆమె అన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో చేసింది ఏమీ లేదని, అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా పార్టీ కార్యాలయం వద్ద బీసీ జయహో సభను జయప్రదం చేయాలని ఆమె విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు మోడీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన పార్టీ కార్యాలయం వద్ద సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు



ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన దర్శిలో జరిగే సదస్సును బీసీలంతా జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు వెంకటేశ్వర్లు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దొనకొండ మండలం గంగదేవిపల్లికు చెందిన పలుకుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండవాలు కప్పి గొట్టిపాటి లక్ష్మి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..

ముండ్లమూరు: దర్శి నియోజకవర్గ టీడీపీ, జనసేన, బిజేపి ఉమ్మడి అభ్యర్థి అయిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మండలంలోని పూరిమెట్ల, ఈదర, బొప్పుడివారిపాలెంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు పంచాయతీలలో ఆమెకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మందలపు వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసిలు కొక్కెర నాగరాజు, వరగాని పౌలు, నాయకులు మేదరమెట్ల వెంకట్రావు, గోవిందు, రమణ, రత్తయ్య, బీమినేని నర్సయ్య, చావా బ్రహ్మయ్య, బద్రి గోపాల్, జంపాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి: ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న నాయీ బ్రాహ్మణులు నేటికీ వెనుకబాటుకు గురికావడం బాధాకరమని, వారి అభ్యున్నతికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలో టిడిపి నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నాయీ బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను నాయీ బ్రాహ్మణ సంఘీయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి అవసరమైన పథకాలను అమలు చేయించేందుకు అధిష్టానం దృష్టికి తీసుకుపోయి కృషి చేస్తానని తెలిపారు. సంగీత కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు, సెలూన్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తొలుత నాయీ



డాక్టర్ ఉగ్రను సత్కరిస్తున్న నాయీ బ్రాహ్మణులు

బ్రాహ్మణులు మేళ తాళాలతో సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించి మద్దతు తెలియజేశారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, టిడిపి జిల్లా సాధికార కమిటీ కన్వీనర్ పాలూరు సత్యం, సభ్యులు పిల్లుట్ల సుధాకర్, కొణిదల మోహన్‌రావు, పసుపుల శివరాం, రాయపాటి నాగరాజు, పథకమూరి రమేష్, ఈదర చిరంజీవి, ఈదర రవికుమార్, కనిగిరి నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు పాలూరి శివప్రసాద్, రాచర్ల వెంకటనారాయణ, చింతలపూడి వాసుదేవరావు, పచ్చువ చంద్రశేఖర్, చింతలపూడి తిరుపాలు, డి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

ముత్తుముల పుష్పలీల ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-గిద్దలూరు

ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ఆయన సతీమణి పుష్పలీల పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం పట్టణంలోని 1వ వార్డులో ఇంటింటికీ తిరిగి టిడిపి, జనసేన, బిజెపిల మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేసి ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల రూ.1,500, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి యేటా రూ.15 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేయనున్నట్లు తెలిపారు. స్థానికంగానే నివాసముంటున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసులరెడ్డికి మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ బి చంద్ర శేఖర్ యాదవ్, మాజీ జడ్పిటిసి పిడతల సరస్వతి, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేషావలి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ముత్తుముల పుష్పలీల

వైసీపీ అభ్యర్థి వెంకటేష్‌ను గెలిపించాలి: బలరాం

ప్రజాశక్తి-చీరాల

రానున్న ఎన్నికలలో వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ కు ప్రజలందరూ మద్దతునిచ్చి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. శనివారం మండలంలోని కావూరివారిపాలెం పంచాయతీలో ముఖ్య నాయకులను వారి వారి స్వగృహాలకు వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనతో రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సిఎం జగన్ రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలతో పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలు ఎంతగానో లబ్ధి పొందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆశాది అంకాలరెడ్డి, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మేడిబోయిన రత్నరెడ్డి, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణరెడ్డి, కావూరి యదలరెడ్డి, పిట్టు నాగిరెడ్డి, దొరబండ సురేష్, పోలిబోయిన అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కావూరివారిపాలెం ముఖ్య నేతలతో బలరాం

టిడిపి అభ్యర్థి కొండయ్యను గెలిపించుకుందాం

బెంగళూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో గౌరీ అమర్నాథ్ ప్రచారం

ప్రజాశక్తి-చీరాల

రాబోయే ఎలక్షన్లలో తెలుగుదేశం కూటమిని అధికారంలోకి తెచ్చుకొని, జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకొని, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకుందా మని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య తనయుడు, యువనేత గౌరీ అమర్నాథ్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక కామధేను కాంప్లెక్స్‌లో బెంగళూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో ఎలక్షన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే ఎలక్షన్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి చీరాల నియోజకవర్గం శాసనసభ్యునిగా మద్దులూరి మాలకొండయ్యను, అదే విధంగా బాపట్ల



కామధేను కాంప్లెక్స్‌లో గౌరీ అమర్నాథ్ ప్రచారం

పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ల గెలుపే లక్ష్యంగా బెంగళూరు టిడిపి ఫారమ్ సభ్యులందరూ కామధేను కాంప్లెక్స్‌లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు టిడిపి ఫామ్ ప్రతినిధులు, నరాల తిరుపతి రాయుడు, కర్పూరపు సుబ్బలక్ష్మి, మోహన్ గౌడ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

48 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండలం ఎన్ గొల్లపల్లిలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆ గ్రామ ఉప సర్పంచ్ జిల్లెల్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు నుంజల చెన్నయ్య, గూడూరి నాగమణి, కటికల ఎలీషమ్మ, మితుకుల రవి, పలపాటి వెంకటేశ్వర్లు, ఉప్పరపాటి కొండలరావు, కటికల ఎస్తేరమ్మల తోపాటు 48 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వారికి కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో ఐక్యంగా కృషి చేద్దామని డాక్టర్ ఉగ్ర సూచించారు. వెనుకబడిన కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే తలంపు తప్ప పదవీకాంక్ష లేదని ఆయన అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కనిగిరి ప్రాంత అభివృద్ధికి నారా చంద్రబాబు నాయుడు నుంచి ఐదు హామీలను తీసుకున్నామని, ఓటుతో విజయాన్ని ఆయనకు అందించాలని కోరారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరినవారితో డాక్టర్ ఉగ్ర

పెద్దారవీడులో ఎరిక్షన్‌బాబు ప్రచారం

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండల కేంద్రం పెద్దారవీడులో శనివారం ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గూడూరు ఎరిక్షన్‌బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళలు, రైతులు తెలుగుదేశం ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. పెద్దారవీడు గ్రామంలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని ఆయన తెలిపారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎరిక్షన్‌బాబు

ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థిని ప్రవల్లికను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

ప్రవల్లికకు సత్కారం

ప్రజాశక్తి-వేటపాలెం

ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన స్థానిక బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీ విద్యార్థులను కళాశాల మేనేజ్మెంట్ అభినందించింది. సీనియర్ ఎంపీసీ విభాగం నుంచి టి ప్రవల్లిక 1000 మార్కులకు 988 మార్కులలో బాపట్ల జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో, రాష్ట్ర స్థాయిలో 4వ స్థానం, ఎం యమునశ్రీ 966, ఎం శ్రావ్య శ్రీలక్ష్మి 956 మార్కులను సాదించారు. జూనియర్ ఎంపీసీ విభాగం నుంచి వి లేఖన 470 మార్కులకు 458 మార్కులు, ఎస్‌డి సుభాని 458, పి సంతోష్ కుమార్ 457, బి ఆదిత్య శ్రీలక్ష్మి 456, ఎస్ఎస్వి ఎస్ దత్త కుమార్ 453, జి సాయి సాత్విక్ 452, ఆర్ నాగేంద్రబాబు 452 సాధించారు. అత్యుత్తమ మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత బాపట్ల జిల్లాలోనే తమ విద్యార్థులు అగ్రభాగాన నిలిచారని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను, సహకరించిన అధ్యాపకులను, సిబ్బందిని బిబిహెచ్ విద్యా సంస్థల ప్రెసిడెంట్ బండ్ల అంకయ్య, వైస్ ప్రెసిడెంట్ కోడూరి ఏకాంబరేశ్వరబాబు సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ లేళ్ల కృష్ణమూర్తి, జాయింట్ సెక్రెటరీ చల్లా వాసుదేవరావు అభినందించారు.

జిల్లా మూడో ర్యాంక్ సాధించిన మాధురి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు




హనుమంతునిపాడు మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం విద్యనభ్యసిస్తున్న గుంటూరి మాధురి 955/1000 మార్కులు సాధించి జిల్లా మూడో ర్యాంకు కైవసం చేసుకుంది. నిన్న విడుదలైన జూనియర్ ఇంటర్ ఫలితాలలో 85%, సీనియర్ ఇంటర్ ఫలితాలలో 90 శాతం ఫలితాలు సాధించారని కేజీబీవీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఇందిరా సుహాసిని తెలియజేశారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు మండల విద్యాశాఖ అధికారులు గుర్రం పెద్దిరాజు, రమణయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

టిడిపిలో చేరిన మైనారిటీ నాయకులు

ప్రజాశక్తి-కంభం రూరల్

గిద్దలూరు నియోజకవర్గం కంభంలో గిద్దలూరు శాసనసభ అభ్యర్థి ముత్తుమల అశోక్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి సమక్షంలో మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ నజీర్ బాషా కుమారులు సయ్యద్ రఫీతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కుప్పా రంగసాయి, తెలుగుదేశం, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు, పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టిడిపిలో చేరుతున్న కార్యకర్తలు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుల్లలచెరువు మండలం రాచకొండ గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కుటుంబాల వారు శనివారం యర్రగొండపాలెంలోని టిడిపి నేత బివి సుబ్బారెడ్డి స్వగృహంలో టిడిపిలో చేరారు. వారికి ఒంగోలు టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బివి సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెరువును నీటితో నింపుతున్న మున్సిపల్ అధికారులు

బాపట్ల చెరువుకు పిటి ఛానల్ నీరు

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణ ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చే చెరువును పిటి చానెల్ నుండి నీటితో మున్సిపల్ అధికారులు నింపుతున్నారు. పిటి ఛానల్ ద్వారా వచ్చే నీటిని మోటార్ల సాయంతో చెరువుకు మళ్లిస్తున్నారు. చెరువు నీటి సామర్థ్యం 24అడుగులు కాగా ఇప్పటికి 18అడుగులమేర చెరువును నీటితో నింపినట్లు మున్సిపల్ డిఈ శ్రీనివాసులు తెలిపారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని కొత్త మల్లాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన 50 కుటుంబాలు టీడీపీని వీడి వైసిపి నాయకులు అబ్బారెడ్డి పార్థసారథి ఆధ్వర్యంలో వైసిపిలో శనివారం చేరారు. వారికి వైసిపి కండువాలు కప్పి వైసిపీ ఎంఎల్ఎ అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి ఆహ్వానించారు. గంధం లాజర్, తంగిరాల ఇసాక్, తంగిరాల అయ్యన్న, గంధం దేవసామి, ఎర్రజాని కోటేశ్వరరావు, ఎర్రజాని వెంకట్రావు, రోశయ్య, సురేంద్ర, తంగిరాల పోతురాజు, తిమోతి, పెద్ద పోతురాజు, చిన్న పోతురాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 71మంది పరీక్షలకు హాజరు కాగా 43మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఎంపిసిలో ఎస్ హేమలత 945, సిహెచ్ గౌతమి 944, బైపిసిలో ఎ మౌనిక 875మార్కులు సాధించినట్లు తెలిపారు. 60.56 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 81మంది పరీక్షలకు హాజరు కాగా 50మంది ఉత్తీర్ణులై 61.73శాతం సాధించారని తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.



దగ్ధమైన అరటి తోట

దగ్ధమైన అరటి తోట - రూ.5 లక్షల నష్టం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కొప్పరం మాజీ సర్పంచి సయ్యద్ సుభాని కి చెందిన నాలుగు ఎకరాల అరటి తోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో అరటితోట శనివారం దగ్ధమైంది. ఘటనలో రూ.5లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు ఎకరాలకు ముందుగా రూ.1.10లక్షలు గుంటూరులో ఉంటున్న భూమి యజమానికి కౌలు చెల్లించినట్లు తెలిపారు. ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంటికే పరిమితమైనట్లు తెలిపారు. అదే అదునుగా చేసుకొని గిట్టని వారు నిప్పు పెట్టి ఉండవచ్చుని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పంట నష్ట వివరాలను సుభాని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేడు మెగా స్కాలర్‌షిప్ టెస్ట్

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు చెరుకుపల్లి ఢిల్లీ పబ్లిక్ స్కూలు ఆధ్వర్యంలో మెగా స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతిగా ట్యాబ్, ద్వితీయ బహుమతిగా సెల్ ఫోన్, తృతీయ బహుమతిగా రు.2వేల నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

నేటి నుండి అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి - బాపట్ల

ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్రం అధికారి వై వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో ఆయన విలేకర్లతో శనివారం మాట్లాడారు. పట్టణ శివారు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు నివారించడంతోపాటు ఆకస్మికంగా జరిగే అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల 14నుండి 20వరకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు 14న అగ్నిమాపక కేంద్రంలో 1944 ఏప్రియల్ 14న బొంబాయి పట్టణంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన అగ్నిమాపక సిబ్బంది సంస్మరణ సభ నిర్వహిస్తామని తెలిపారు. 15న పట్టణంలో ప్రధాన కూడళ్ళు, పాత బస్టాండ్, గడియార స్తంభం సెంటర్, ఎజి కాలేజీ సెంటర్, రైల్వే స్టేషన్, చీలు రోడ్, కొత్త బస్టాండ్ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై



వై వెంకటేశ్వరరావు

అవగాహన కల్పిస్తామని తెలిపారు. 16న గాయత్రీ అపార్ట్మెంట్, పూరి గుడిసెలు ఎక్కువగా ఉన్న డ్రైవర్స్ కాలనీ, సుందరయ్య కాలని, ఎంఆర్‌కె నగర్‌లో వంట గ్యాస్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. 17న జేమ్స్ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులకు ఫైర్ అవేర్ నెస్ ప్రోగ్రాం నిర్వహిస్తామని తెలిపారు. 18న ఇండస్ట్రియల్ ఏరియా, కోన ఫిల్లింగ్ స్టేషన్, హెచ్‌పి గ్యాస్ గోడౌన్, ఇండెన్ గ్యాస్ గోడౌన్లలో తనిఖీలు నిర్వహించి, అగ్ని ప్రమాదాల నివారణ, జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. 19న ప్రభుత్వ ఏరియా వైద్యశాల, వెంకటేశ్వర పాలీ క్లినిక్‌లో రసాయనాల వాడకం, ఎక్సరే తదితర ఎలక్ట్రానిక్ పరికరాల వాడకంలో పాటించాల్సిన అగ్ని ప్రమాద నివారణ చర్యలను వివరించనున్నట్లు తెలిపారు. 20న స్థానిక అగ్ని మాపక కేంద్రంలో ముగింపు సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తమ కార్యక్రమాలకు ప్రజల సహకరించాలని కోరారు.

మద్యం పంపిణీకి అడ్డుకట్ట

సెబ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మార్కాపురం

ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా మద్యం సీసాలను నిల్వ ఉంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుంటూరు సెబ్ హెడ్ క్వార్టర్స్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని సెబ్ కార్యాలయంలో ఆ శాఖ అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ కమిషనర్ రవి ప్రకాష్ ఆదేశాల మేరకు ఎన్నికల నేపథ్యంలో ప్రలోభాలకు గురి చేసేందుకు మద్యం సీసాలను నిల్వ ఉంచి ప్రజలకు సరఫరా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం రహిత ఎన్నికలు నిర్వహించేందుకు తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. అక్రమంగా మద్యం సీసాలను అమ్మే వారు, పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని



సమావేశంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ శ్రీనివాసరావు

సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా ఎన్నికల్లో పంచేందుకు నిల్వ చేసిన మద్యం సీసాల సమాచారాన్ని తమకు తెలపాలని కోరారు. మద్యం రహితంగా ఎన్నికలు జరిగితే ప్రజలు మంచి నడవడికతో తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో సెబ్ సిఐ, ఎస్ఐలు శ్రీనివాస్, గోపాలకృష్ణతోపాటు మార్కాపురం పరిధిలోని ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వెలిగొండ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి

బిసివైపి ఎంఎల్ఎ అభ్యర్థి రావెల్ల భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి - మార్కాపురం

స్థానిక ప్రెస్ క్లబ్ నందు బిసివైపి ఎంఎల్ఎ అభ్యర్థి, రైతు బిడ్డ రావెళ్ల భాగ్యలక్ష్మి విలేకరులతో మాట్లాడారు. రైతులు, ప్రజలకు అండదండగా ఉండేందుకే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. బీసీవైపి తరపున తనకు అవకాశాన్ని కల్పించిన బోడె రామచంద్ర యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ ప్రాంతంలో ముగ్గురు ఎంఎల్ఎలు, ఒక మంత్రి ఉండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయారని ఆరోపించారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులు పూర్తికాకుండానే వారి ఖాతాలో వేసుకు నేందుకు జాతికి అంకితం చేశారని అన్నా రు. వెలుగొండ ముంపు గ్రామాల ప్రజలకు ఆర్అర్ ప్యాకేజీ అందించ కుండా మోసం చేశారని అన్నారు. మళ్ళీ ఓట్లు వేయమని అడగటం ఏమిటని ప్రశ్నించారు. బీసీవైపి రాష్ట్ర అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ చేసిన మంచి పనులను



విలేకర్ల సమావేశంలో బిసివైపి అభ్యర్థి భాగ్యలక్ష్మి

చూసి చెరకు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో 36వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత రామచంద్ర యాదవ్‌కు దక్కుతుందని అన్నారు. త్వరలో ప్రచారాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. బీసీవైపి ఇన్‌ఛార్జి పులిమీ ఆత్మరా ములు, బత్తుల కాటంరాజు, మేకల పెద్దిరాజు, విజయ వర్ధన్, నక్క నాసర్, బత్తుల రోశయ్య, ధనంకుల వెంకటేశ్వర్లు, పిట్టమల్ల నాగరాజు, రాజేశ్వరి, భత్తల బాల గురవయ్య పాల్గొన్నారు.

తాగునీటికి మాత్రమే వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రస్తుతం ప్రభుత్వం కాలువలకు విడుదల చేసిన నీటిని త్రాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని తహశీల్దారు ముని లక్ష్మి సూచించారు. కృష్ణా పశ్చిమ బ్యాంక్ కెనాల్‌కు నీరు విడుదల చేసినట్లు తెలిపారు. ఆ నీరు రేపల్లె మండలం నుండి దిగువకు త్రాగునీటి కొరకు పారుతుందని తెలిపారు. దిగువ ప్రాంతాల్లోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నింపుకోవాల్సి ఉందన్నారు. ఈ నీటిని భట్టిప్రోలు మండలం వెల్లటూరు, గోరిగపూడి,



తహశీల్దారు మునిలక్ష్మి

పోలేరు, పెదలంకా, పెసర్లంక, చింత మోటు వంటి కాలువకు ఇరువైపులా ఉన్న గ్రామాల రైతులు పంటలకు ఎక్కడైనా ఆయిల్ ఇంజన్ల ద్వారా గాని, నేరుగా పారే తూముల ద్వారా గాని వినియోగించ రాదని హెచ్చరించారు. రైతులను అప్రమత్తం చేసేందుకు ఆ గ్రామాల్లో వీఆర్ఎలు, పంచాయతీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సిబ్బంది కళ్ళు కప్పి రైతులు ఆయా పంటలకు కాలువల ద్వారా పారే నీటిని వినియోగిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ ఏలూరి

మళ్లీ జగన్ వస్తే ఆర్థిక సంక్షోభమే

ప్రజాశక్తి - పర్చూరు

వైసిపి అరాచక పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. పట్టణంలో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. మరోసారి జగన్ వస్తే రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలోకి వెళతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి మళ్లీ గాడిలో పడాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలన్నారు. ఎంఎల్ఎ ఏలూరి ఆప్యాయంగా పలకరిస్తూ తన హయాంలో చేసిన అభివృద్ధి వివరించారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. మండలంలోని చెరుకూరులో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రధాన కూడలిలో వ్యాపారులు, ప్రజలను ఓటు అభ్యర్థించారు. వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.

విజ్ఞాన్ కాలేజి విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - రేపల్లె

సీనియర్ ఇంటర్ ఫలితాలలో విజ్ఞాన్ ఓకేషల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ సాజిద్ పాషా తెలిపారు. విద్యార్థులను శనివారం అభినందిం చారు. కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు గత 16ఏళ్లుగా అనేక సార్లు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాదించామని చెప్పారు. ప్రస్తుతం ఇంటర్ ఫలితాల్లో ఫస్ట్ ఇంటర్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్‌లో గూడూరు హారిక 481 మార్కులతో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించారని చెప్పారు. టి అనూష 462 మార్కులతో జిల్లా ద్వితీయ స్థానం సాధించిందని చెప్పారు. ఎంపిహెచ్‌డబ్ల్యు ఫిమేల్ నర్సింగ్‌లో జి పావనిలక్ష్మి 476మార్కులతో జిల్లా స్థానం, ఇ పద్మ 440మార్కులతో టౌన్ సెకండ్‌లో నిలిచారని చెప్పారు. సీనియర్ ఇంటర్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్‌లో బి అనిల్ కుమార్ 922మార్కులతో టౌన్ ఫస్ట్ నిలిచారని, నర్సింగ్‌లో 922మార్కులతో బి సమీరా టౌన్ ఫస్ట్ సాధించిందని, జి భవ్య 907 మార్కులతో టౌన్ ద్వితీయ స్థానం సాధించగా, సిహెచ్ గాయత్రి 905మార్కులతో టౌన్ తృతీయ స్థానం సాధించారని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రిజ్వాన పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఎన్నికల సందర్భంగా మండలంలోని సూదివారి పాలెంలో స్వీప్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ డిటి విజయ భాస్కరరెడ్డి మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఏప్రిల్ 15వరకు కొత్తగా ఓటు కొరకు నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విఆర్ఓ కె గురవయ్య పాల్గొన్నారు.

సామాజిక సేవామూర్తులకు సన్మానం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని వేలమూరిపాడు గ్రామంలోని రామాలయం వద్ద ఈనెల 17న శ్రీరామనవమి సందర్భంగా మా ఊరు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సామాజిక సేవ చేస్తున్న సేవామూర్తులను సత్కరించనున్నట్లు మా ఊరి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బబ్బూరి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో సామాజిక సేవామూర్తులను 16 మందిని గుర్తించామని తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకొని మరికొంత మంది సామాజిక సేవాలో పాల్గొనే విధంగా కృషి చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో తమ కమిటి కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. వివిధ అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించే ప్రతి ఒక్కరిని గౌరవించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని పేర్కొన్నారు. ఒంగోలు చందు డాన్స్ అకాడమీచే భరతనాట్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ మాట్లాడుతూ మా ఊరి అభివృద్ధి కమిటీతో కలసి మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న వరికూటి అశోక్ బాబు

ఆనందబాబు వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - వేమూరు

రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపు తధ్యమని ఆ పార్టీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని చావలి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొల్లూరులో జరిగిన టిడిపి ప్రజాగళం సభలో చంద్రబాబు, ఆనంద బాబు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గానికి దండుపాల్యం బ్యాచ్ వచ్చిందని ఆనందబాబు చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. చంద్రబాబు సైతం రాష్ట్రంలో వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి, సంక్షేమం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. వైసిపి పట్ల నియోజకవర్గంలో పెరిగిన ఆదరణతో రానున్న ఎన్నికల్లో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎలమటి మోహన్, జడ్పిటిసి గాజుల హేమలత, నాయకులు గాజుల మోహన్, భాను ప్రకాష్ ఉన్నారు.



పొగాకు పరిశీలిస్తున్న ఒంగోలు ఆర్ఎం ఎం లక్ష్మణరావు

అక్రమ కొనుగోళ్లకు మొగ్గు చూపొద్దు

ప్రజాశక్తి - కొండపి

పొగాకు చూర, బిట్లు, ఎండు ఆకులు అమ్మకం కొరకు పొగాకు బోర్డు అదికారులు తగిన చర్యలు తీసుకుంటారని, రైతులు బయట అక్రమ కొనుగోళ్లకు మొగ్గుచూపువద్దని పొగాకు బోర్డు ఒంగోలు ఆర్ఎం ఎం లక్ష్మణరావు తెలిపారు. పొగాకు వేలం, మార్కెట్‌ను పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడారు. పొగాకు బయ్యర్లతోనూ, రైతులతోనూ విడివిడిగా పొగాకు మార్కెట్ తీరుతెన్నుల గురించి చర్చించారు. రైతుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో ఎటువంటి గ్రేడులు అమ్ముడుపోతున్నాయో గ్రహించి ఆ ప్రకారం రైతులు బేళ్లను తీసుకురావాలని సూచించారు. పొగాకు ట్రేడ్ బయ్యర్లతో మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులకు ఎక్కువగా లో గ్రేడ్, మీడియం గ్రేడ్ పొగాకు పండినందువలన ఆయా గ్రేడుల ప్రకారం మంచి ధరను ఇవ్వాలని కోరారు.

అత్యధిక ధర కిలో రూ.249

కొండపి వేలం కేంద్రంలో అత్యధిక ధర కిలో రూ.249 శనివారం పలికిందని వేలం నిర్వహణాదికారి జి సునీల్‌కుమార్ తెలిపారు. వేలం కేంద్రానికి ఎన్ఎన్ కండ్రిక, పెట్లూరు, వర్ధినేనిపాలెం, జగ్గరాజుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 889 బేళ్లను అమ్మకానికి ఉంచారని, అందులో 705 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 184బేళ్లు వివిద కారణాలతో వెనక్కి పంపినట్లు తెలిపారు. అత్యధిక ధర కిలో రూ.249, అత్యల్ప ధర కిలో రూ.220, సరాసరి ధర కిలో రూ.228.91 పలికిందన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - కొండపి

ఎటువంటి ప్రలోబాలకు గురికాకుండా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సిఐ వై పాండురంగారావు యువతకు, పెద్దలకు సూచించారు. కట్టావారిపాలెంలోని పోలేరమ్మ గుడి వద్ద ఉన్న గ్రామస్థులకు ఎన్నికల నియమావళిని గురించి వివరించారు. ప్రస్తుతం 144సెక్షన్ అమలులో ఉన్నందున జనం గుంపులుగా ఉండకూడదని అన్నారు. ఎన్నికల కేసుల్లో ఇరుక్కుంటే జీవితాలు నాశనమవుతాయని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్ఐ కృష్ణబాజీబాబు ఉన్నారు.

అడుగంటిన భూగర్భజలాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వేసవి ప్రారంభం కావడంతో గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకం ద్వారా అందించే త్రాగునీటికి సమస్యలు ఎదురవుతున్నాయి. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా భూగర్భ జలాలు అడుగంటి నీరు లభ్యత లేకపోవడంతో త్రాగునీటి సమస్య ఎదురవుతుంది. బోరు వసతి లేని గ్రామాల్లో నీరు అందకపోవటంతో విద్యుత్ మోటార్ల సైతం కాలిపోతున్నాయి. భట్టిప్రోలు, పల్లెకోన, ఐలవరం గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఎదురవుతుంది. పది రోజుల క్రితం ఐలవరంలో ప్రధాన వాటర్ ట్యాంకు పైపులైన్ ద్వారా సరఫరా నిలిచిపోవడంతో దానిని పంచాయతీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన 8బోర్లు ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం చూపారు. అదే రీతిలో ప్రస్తుతం దళిత వాడకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డైరెక్ట్ పంపింగ్ బోర్లు కూడా భూగర్భ జలాలు లేక నీరు అందకపోవడం వల్ల ఆ ప్రాంతానికి నీటి సమస్య ఎదురైంది. దీంతో ఉన్న పైప్ లైన్‌ను బోర్లను తొలగించి నూతన బోర్లు ఏర్పాటు చేసినందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ గ్రామాల్లో భూగర్భ జలాలు లేక ఎనిమిది నుండి 12బోర్ల వరకు ఏర్పాటు చేశారు. రెండు అంగుళాల పైపుల ద్వారా నీటిని ట్యాంకులకు అందించుకోవలసిన దుస్థితి నెలకొంది.



త్రాగునీటి పైపులు నిర్మాణం చేస్తున్న సిబ్బంది

చెరువులు ఎండిపోవడమే నీటి సమస్యకు కారణం

ఏడాది రబీ సీజన్లో సాగునీటి కాలువలకు నీటిని విడుదల చేయకపోవడంతో గ్రామాల్లోని చెరువుల నీటిని రైతులు పంటలకు వినియోగించుకున్నారు. దీంతో చెరువులు ఒట్టిపోయాయి. దీంతో భూగర్భ జలాలు అడుగంటాయి. బోర్లకు నీరు అందక తాగునీటి సమస్య ఎదురైంది. ప్రస్తుతం కాలువలకు విడుదల చేసిన నీటిని సక్రమంగా ఎండిపోయిన చెరువులకు నింపుకుంటే కొంతమేర గ్రామాల్లో త్రాగునీటి కొరత తీరే అవకాశం ఉందని పలువురు చెబుతున్నారు.

రాజ్యాంగాన్ని మార్చే యత్నాలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మతతత్వ విధానాలకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చేలనే ప్రయత్నం చేస్తుందని, అందువలనే దేశంలో రాజ్యాంగాన్ని మార్చాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే వాదనలు ముందుకు వచ్చాయని, అందుకే రాజ్యాంగాన్ని తులనాత్మకంగా పరిశీలించాలని వీక్షణం పత్రిక ఎడిటర్ వేణుగోపాల్ అన్నారు. అంబేద్కర్ జయంతి, కారల్ మార్క్స్, భగత్‌సింగ్, చంద్రా రాజేశ్వరరావు వర్ధంతి సభల సందర్భంగా ఒంగోలు శాస్త్రీయ, సామ్యవాద అధ్యయన వేదిక ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో వేదిక కన్వీనర్ ఎం వెంకయ్య అధ్యక్షతన సభ, చర్చావేదిక నిర్వహించారు. 'భాతర రాజ్యాంగ పరిరక్షణ నేటి భాతర దేశం' అనే అంశంపై ఆయన మాట్లాడారు. ప్రజాస్వామిక ఉద్యమకారులను విచారణ లేకుండా సంవత్సరాల తరబడి జైళ్లలో నిర్బందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిరెడ్డి హనుమంతరెడ్డి పాల్గొన్నారు.



చర్చావేదికలో మాట్లాడుతున్న వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్

ఇవిఎంలను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ర్యాండ మైజేషన్ ప్రకారం ఈవిఎంలను సంబంధిత నియోజకవర్గాలకు పంపుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ దిశగా స్థానిక మామిడిపాలెంలోని ఈవిఎం గోదాము ప్రాంగణంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం ప్రారంభించిన ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎం మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం నిర్వహించామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు ఆదివారం జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీలకు సంబంధించిన ఈవిఎంలను ర్యాండమైజేషన్ ప్రకారం ఆయా నియోజకవర్గాలకు తరలిస్తామన్నారు. ఈ మొత్తం ప్రక్రియను సిసి టివిల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి ఈఎంఎస్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తున్నామని అన్నారు. అనంతరం వాటికి సరికొత్త నెంబర్లు కేటాయించి పటిష్ఠ పోలీసు బందోబస్తు మధ్య ఆయా నియోజకవర్గాల్లోని తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తామన్నారు. వీటిని తీసుకెళ్లే వాహనాలకు జిపిఎస్ అనుసంధానం ఉంటుందన్నారు.కార్యక్రమంలో డిఆర్ఒ ఆర్ శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వైసిపి ప్రతినిధి డి క్రాంతి కుమార్, టిడిపి ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, కాంగ్రెస్ ప్రతినిధి ఎస్‌కె రసూల్, బిజెపి ప్రతినిధి గుర్రం రాజశేఖర్ పాల్గొన్నారు.



ఈవిఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

ఉరుములు, మెరుపులతో రైతు దిగాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఖరీఫ్ సీజన్ చివరిలో వరి పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలు కురిసి పంటను నీటిపాలు చేసింది. దాని నుండి కోలకోక ముందే రబీలో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న పంట ప్రస్తుతం చేతికి అందుతుందనుకున్న తరుణంలో గత రెండు రోజులుగా అక్కడక్కడ కురుస్తున్న వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడి వాతావరణంలో మార్పు రావడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రబీలో పంటకు సాగునీరు లేక పంట బెట్ట బారి ముందుగానే కోతదశకు వచ్చింది. ఆ పంటను ఖర్చులైనా గిడతాయని దక్కించుకునే ప్రయత్నంలో రైతులు ఉండగా ఉరుములు, మెరుపులతో కూడిన చినుకులు పడటంతో ఆందోళనకు గురవుతున్నాడు. శనివారం మధ్యాహ్నం 3గంటల నుండి వాతావరణంలో మార్పులు వచ్చి ఒకసారిగా మేఘవృతమైంది. పంటను కాపాడుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేశారు. ఓ మోస్తరు వర్షానికి మొక్కజొన్న కండె కొంతమేర తట్టుకోగలుగుతుంది. కానీ తెల్ల జొన్న మాత్రం ఏ మాత్రం చినుకులు కురిసినా తడిసిన గింజలు ఫంగస్ ఏర్పడి, నల్లగా రంగు మారి, గింజలు నేలపై రాలిపోయే ప్రమాదం ఉందని జొన్న సాగు చసిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏట గతంలో రైతులకు ప్రభుత్వం రాయితీపై పరదా పట్టాలను అధికారులు అందించేవారు. కానీ గత నాలుగేళ్లుగా అలాంటి పరదా పట్టాలు ఎక్కడ అందించిన దాఖలాలు లేవు. ఇలాంటి విపత్కర పరిస్థితిలో కాపాడుకునేందుకు ఆ పరదా పట్టాలు ఎంతో ఉపయోగపడేవి.

ప్రజల రుణం తీర్చుకుంటా: కందుల

ప్రజాశక్తి - పొదిలి

ఒక్క అవకాశం ఇవ్వండి. ప్రజల రుణం తీర్చు కుంటానని టిడిపి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి కోరారు. మండలంలోని కుంచేపల్లిలో ఒంగో లు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు రాఘవ రెడ్డితోకలిసి ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. రాఘవరెడ్డి, జనసేన కనిగిరి ఇంచార్జి వరికూటి నాగరాజు, కందుల విగ్నేష్‌రెడ్డిలకు గ్రామస్తులు స్వాగతం పలికారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో మార్కాపురం నియోజకవర్గంలో తాను శక్తి వంచన లేకుండా అభివద్ధి చేశానన్నారు. గత 22ఏళ్లుగా ప్రజల మధ్యనే ఉండి పని చేశానన్నారు. మళ్లీ టిడిపి అధికారానికి వస్తే మార్కాపురం జిల్లా, వెలుగొండ పూర్తి చేసి సాగు, తాగునీళ్ల ఇస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మీగడ ఓబుల్‌రెడ్డి, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బాదం రవికుమార్‌రెడ్డి, వరికుంట్ల అనిల్ పండు, సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, పేరం బలరామిరెడ్డి పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-పొదిలి

టిడిపి ఉమ్మడి కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి, కందుల విగ్నేష్‌రెడ్డి సమక్షంలో మండలంలోని టీ సల్లూరు గ్రామానికి చెందిన 15కుటుంబాలు, మాజీ జడ్‌పిటిసి కాటూరిపెద్ద బాబు ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో టిడిపిలో చేరారు. జొన్నలగడ్డ రామాంజినేయులు, కిలారి ఏడుకొండలు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కిలారి సుబ్బారావు, కిలారి నరేంద్ర, జొన్నలగడ్డ ప్రసన్న నారాయణ, పేర్ని సురేంద్ర, కిలారి తిరుపతి స్వామి, పేర్ని రమణయ్య, మర్రిపూడి శ్రీను, జొన్నలగడ్డ రమేష్ తదితరులు చేరారు. టిడిపి నాయకులు కాటూరి వెంకట నారాయణ బాబు, మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుర్దూస్, ఉలవా గోపి, కాటూరి శ్రీను, యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్‌లో మెరిసిన ఆణిముత్యం

ప్రజాశక్తి - పొదిలి

స్థానిక శ్రీమహర్షి ఉన్నత పాఠశాల్లో చదివిన పూర్వ విద్యార్ధిని బి నిమిషా శ్రీసాయి ఇంటర్ పరిక్షా ఫలితాల్లో రాష్ట్ర ప్రథమ స్దాయిలో ద్వితీయ మార్కులు సాధించి తన ప్రతిభన చాటుకుంది. ఈ సందర్భంగా శ్రీ మహర్షి స్కూల్ యాజమాన్యం విద్యార్ధినిని ఘనంగా సత్కరించారు. నెల్లూరు నారాయణ కాలేజ్‌లో ఇంటర్ పూర్తి చేసుకున్న బి నిమిషా 991మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నివడంపై స్దానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్ధిని తల్లిదండ్రులు బుదాటి శ్రీధర్, దివ్య దంపతులను, విద్యార్ధిని ఘనంగా సత్కరించారు. పాఠశాల యాజమాన్యం డి సురేష్, టి సాయిరాం, సిహెచ్ మురళి కష్ణ పాల్గొన్నారు.

వైసిపిని గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి

మార్కాపురం వైసిపి అభ్యర్థి అన్న వెంకటరాంబాబు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆన్నా కోడలు అనూష ప్రచారం నిర్వహించారు. విశ్వనాథపురంలో ఇంటింట ప్రచారంలో కష్ణ చైతన్యతో కలిసి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైసిపి పట్టణ అధ్యక్షురాలు ఎస్‌కె నూర్జహాన్ బేగం, దోర్నాల వరలక్ష్మమ్మ, వరికూటి శిరీష పాల్గొన్నారు.

చోరీ యత్నంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - పొదిలి

రెండు రోజుల క్రితం గురువారం రాత్రి మండలంలోని కాటూరివారిపాలెంలో కోటేశ్వరరావు ఇంటి కిటికీల ఊచలు విరిచి చోరీకి విఫలయత్నం చేశారు. ఇరుగుపొరుగు అప్రమత్తతో పారిపోయారు. ఈ సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు.



తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు

కలెక్టర్ రంజిత్‌బాషా


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. సాగర్ నీటి విడుదల, విద్యుత్ సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో శనివారం ఆయన బాపట్ల నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పశ్చిమ కష్ణా డెల్టా, సాగర్ కాల్వల ద్వారా ఈనెల 17వ తేది వరకు తాగునీరు విడుదలవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన తాగునీటి చెరువులన్నిటిని నూరు శాతం నింపాలన్నారు. ముందుగా కాల్వల గుర్తించిన తాగునీటి చెరువులన్నీ పూర్తిగా నింపాలని బాపట్లకు నీరు విడుదల చేసినట్లు వివరించారు. తాగునీటి పైపులైన్లు, చెరువుల లీక్ లను పూర్తిగా అరికట్టాలన్నారు. ప్రజల తాగునీటి అవసరాల కోసం విడుదల చేసిన నీటిని పంట పొలాలు, చేపల చెరువులకు దారిమళ్లించ కుండా అధికారులు పర్యవేక్షించాల న్నారు. సాగర్ కాల్వలపై పోలీసులు గస్తీ తిరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ ను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనులు విరివిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు 40 వేల మంది కూలీలకు పనులు కల్పించాలన్నది లక్ష్యం కాగా ఆ మేరకు నిరుపేదలకు ఉపాధి కల్పించాలన్నారు. కనీసం రూ.300లకు కూలి తగ్గకుండా చూడాలన్నారు. యద్దనపూడి, చుండూరు, సంతమాగులూరు, చెరుకుపల్లి, చినగంజాం మండలాలలో పురోగతి లేకపోవడంపై సంబంధిత ఎంపీడీవోలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జల వనరుల శాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

'ఉమామహేశ్వర'కు అత్యధిక మార్కులు

విద్యార్థులను అభినందించిన యాజమాన్యం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఉమా మహేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్స్ సి. మల్లేశ్వరరావు, సి. జయ లక్ష్మి తెలియజేశారు. సీనియర్ ఎంపిసి విభాగంలో ఎస్‌కె సమీరా 1000కి 988 మార్కులు, ఎం.వర్షిణి 986 మార్కులు, ఎంవి మమత 984, ఎం.భవానీ 982 మార్కులు, వి. సాయి స్వర్ణ కౌశల్ 980 మార్కులు సాధించార న్నారు. సీనియర్ ఎంఇసి విభాగంలో కె.సాయి శృతి 1000కి 978 మార్కులు, సీనియర్ బైపిసి విభాగంలో యు.అఖిల 1000కి 972 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపిసి విభాగంలో సిహెచ్ లావణ్య 470కి 460 మార్కులు, బి.ప్రసన్న కుమారి 460 మార్కులు సాధించారన్నారు. జూనియర్ బైపిసి విభాగంలో ఎం.సుజిత 440కి 435 మార్కులతో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు, జి.తనూజ 440కి 434 రాష్ట్ర స్థాయి రెండో ర్యాంకు సాధించారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, సహకరించిన అధ్యాపక బృందానికి కళాశాల డైరెక్టర్స్ సి.మల్లేశ్వరరావు, సి.జయలక్ష్మి అభినందనలు తెలియజేశారు.



19న టీడీపీ అభ్యర్థి స్వామి నామినేషన్

22న వైసీపీ అభ్యర్థి సురేష్‌ది..


స్వామి


సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి నియోజకవర్గంలో తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఖరారవడంతో నామినేషన్లు వేసేందుకు సిద్ధమయ్యారు. 18వ తేదీ నోటిఫికేషన్ రావడంతో 19వ తేదీనే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ప్రస్తుత కొండేపి నియోజకవర్గ శాసన సభ్యులుగా ఉన్న డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి నామినేషన్ దాఖలు చేయనున్నారు. 19వ తేదీ ఉదయం కొండేపిలోని నామినేషన్ దాఖలు చేసి అక్కడ టిడిపి భారీ బహిరంగ సభకు సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కూడా 22వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇప్పటికే ఇద్దరు తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్లకు సంబంధించి తేదీలను ఖరారు చేయడం జరిగింది.



నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా: విజేష్‌రాజ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్: ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే సంతనూతలపాడు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజ్ పేర్కొన్నారు. స్థానిక క్లౌపేట 2వ లైన్‌లో మాజీ ఎమ్మెల్యే డేవిడ్‌రాజ్ నివాసంలో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే డేవిడ్‌రాజు పాల్గొన్నారు.





